క్లుప్తంగా

నేడు శిక్షణ కార్యక్రమం

పులివెందుల : పట్టణంలోని భాకరాపురంలో ఉన్న వైఎస్సార్ ఆడిటోరియంలో బుధవారం ఉదయం 9 గంటలకు లింగాల, తొండూరు, సింహాద్రిపురం, వేముల మండలాలకు చెందిన సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి హాజరై సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు దిశా నిర్దేశం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ఆయా మండలాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, మండలాల కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, జేసీఎస్ కన్వీనర్లు తప్పకుండా హాజరు కావాలని పార్టీ వర్గాలు తెలిపాయి.

పన్నుల వసూళ్లపై దృష్టి సారించాలి

పులివెందుల టౌన్ : త్వరలో ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో వందశాతం పన్నుల వసూలుకు సిబ్బంది కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి సిబ్బందికి సూచించారు. పట్టణంలోని కూరగాయల మార్కెట్‌ను ఆయన పరిశీలించి ఎక్కడపడితే అక్కడ కూరగాయల వ్యర్థాలను వేయకుండా నిర్దేశించిన స్థలం వేసి మార్కెట్‌ను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం జగనన్న హౌసింగ్ కాలనీలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. కూలీల సంఖ్యను పెంచి ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆయన కాంట్రాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ఉరుసు ఉత్సవాలు

పెండ్లిమర్రి : మండలంలోని మొయిళ్లకాల్వ గ్రామంలో వెలసిన శ్రీ నారాయణస్వామి ఆరాధన, శ్రీ హజరత్ హుస్సేన్ వల్లి ఉరుసు ఉత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఉదయం గంధంతో ఉత్సవాలను దర్గా కమిటీ సభ్యులు ప్రారంభించారు. బుధవారం ఆలయ అవరణలో న్యూ క్యాటగిరి ఎద్దులచే బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.

ప్రతి విద్యార్థిని ఉన్నత స్థానం చేరుకోవాలి




మాట్లాడుతున్న జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి

పెండ్లిమర్రి : ప్రతి విద్యార్థిని ఉన్నత స్థానం చేరుకోవాలంటే చదువు ఒక్కటే మార్గమని జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మంగళవారం స్కూల్ డే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు విద్యార్థి దశ నుంచి కష్టపడి చదివితే భవిష్యత్ బాగుటుందన్నారు. అనంతరం పాఠశాలలో మంచి ప్రతిభ కనబరించిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో అల్తాఫ్ హుస్సేన్, ఎస్ఓ సరస్వతి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

కమనీయం లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

వల్లూరు : మండలంలోని మాచిరెడ్డిపల్లెలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఐదవ రోజైన మంగళవారం స్వామివారి కల్యాణ మహోత్సవం వేద పండితులు కన్నుల పండువగా నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు కల్యాణ మహోత్సవాన్ని కనులారా వీక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఉత్సవ విగ్రహాలతో ఆలయ ప్రదక్షిణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అల్లెం గుండు ఎత్తు పోటీలు ఆసక్తి కరంగా సాగాయి. చెక్క భజన పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఐదు రోజులుగా జరుగుతున్న బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ఘనంగా ముగిశాయి. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పుత్తా నరసింహారెడ్డి దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హోలీ



రంగులు చల్లుకుంటున్న మార్వాడీలు

జమ్మలమడుగు : పట్టణంలోని హోలీ పండుగను మార్వాడీలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబభవాని ఆలయం వద్ద కాముడు విగ్రహాన్ని తగులబెట్టి రంగులు చల్లుకుంటూ సంబరాలను నిర్వహించారు.

ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే లైసెన్స్ మంజూరు

పులివెందుల రూరల్ : డ్రైవింగ్ నేర్చుకున్న యువకులు ట్రాఫిక్ రూల్స్‌పై ప్రత్యేక దృష్టి పె డితే సులువుగా లైసెన్స్‌కు ఉత్తీర్ణత సాధిస్తారని పులివెందుల ఎంవీఐ ప్రసాద్ తెలిపారు. మంగళవారం పులివెందుల ఎంవీఐ కార్యాలయంలో అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ నేర్చుకున్న యువకులకు ఆయన సూచనలు చేశారు. ఎల్ఎల్ఆర్ అనేది పర్మినెంట్ లైసెన్స్ కాదని.. తాత్కాలికమన్నారు. డ్రైవింగ్ నేర్చుకుంటున్న సమయంలో యువకులు మెళకువలను నేర్చుకోవాలన్నారు. చైతన్య మహిళా మండలి సభ్యుడు మైఖేల్, బీఎస్ఆర్ టెక్నికల్ డ్రైవింగ్ స్కూలు కరస్పాండెంట్ నాగేంద్రలు పాల్గొన్నారు.

ఆదర్శంగా నిలుస్తున్న మహిళలు

మహిళా దినోత్సవం

పులివెందుల రూరల్ : పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లె గ్రామానికి చెందిన వెంకట నారాయణమ్మ తన పొలంలో అరటి సాగు చేస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తోంది. ఆమె భర్త పదేళ్ల క్రితం చనిపోవడంతో అప్పటి నుంచి వ్యవసాయ పనులు చేస్తూ తన కుటుంబాన్ని పోషిస్తోంది. ఆమెకు 8, 9వ తరగతి చదువుతున్న ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆమె భర్త పేరు నంద్యాల ప్రతాప్‌రెడ్డి తన పొలంలో వ్యవసాయ పనులు చేస్తూ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. వెంకట నారాయణమ్మ తనకున్న 9 ఎకరాల పొలంలో అరటిని సాగు చేస్తోంది. ఎకరాకు రూ. 1.50 లక్షలు పెట్టుబడి పెట్టి సాగు చేస్తోంది. అరటి పంటలు బాగా పండితే ఎకరాకు రూ.3 లక్షల చొప్పున ఆదాయం వస్తుంది. మహిళా రైతు వెంకట నారాయణమ్మ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.



సాగుచేసిన అరటి పంట వద్ద మహిళా రైతు వెంకటనారాయణమ్మ

పోరాడి నిలిచిన మహిళ..

జమ్మలమడుగు రూరల్ : కొన్ని సంవత్సరాల క్రితమే భర్త అనారోగ్యంతో మృతి చెందడంతో అధైర్యపడకుండా కుమారుడుని ఒక వైపు చదివించుకుంటూ ఓ చిన్నపాటి మిఠాయి దుకాణం ప్రారంభించి నేడు పలువురికి ఆమె ఉపాధి చూపిస్తున్న తీరు అందరిని ఆకట్టుకుంటోంది. జమ్మలమడుగు పట్టణానికి చెందిన మద్దాల వెంకటశెట్టి భార్య మద్దాల రత్నలక్ష్మీలు ఇరువురు భార్యభర్తలు వీరికి ఒక బాలుడు ఉన్నారు. భర్త అప్పట్లో ఫొటోలకు ఫ్రేమ్‌లు వేస్తూ జీవనోపాధి చేసుకుని జీవించేవారు. 18 సంవత్సరాల క్రితం అనారోగ్యంతో వెంకటశెట్టి మరణించాడు. అప్పుడు 12 సంవత్సరాల కుమారుడితో రత్నలక్ష్మీ అధైర్యపడకుండా ఓ చిన్న పాటి మిఠాయి దుకాణం ప్రారంభించింది. నాటి నుంచి నేటి వరకు వ్యాపారం అభివృద్ధి చెంది మిఠాయిలు, మిక్చర్, భోజనాలు, కర్రీస్ పాయింట్ పెట్టుకుని మరో ఐదు మంది మహిళలకు ఉపాధి చూపిస్తోంది. ఆమె కుమారుడిని ఇంజనీరింగ్ వరకు చదివించడంతో కుమారుడు ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్నాడని తెలిపింది. పట్టణంలో పలువురికి ఆమె ఆదర్శంగా నిలచింది.



పృథ్వీ స్వగృహ ఫుడ్ సెంటర్ పేరుతో వ్యాపారం చేస్తున్న రత్నలక్ష్మీ

మహిళల ఉత్తమ సేవలు

ఎర్రగుంట్ల : మండలంలో కీలక శాఖలలో మహిళా అధికారులు తమ సేవలను అందిస్తున్నారు.

పేదలకు వైద్య అందించడంలో..



తల్లిదండ్రులు ఇచ్చిన స్ఫూర్తితోనే వైద్య వృత్తి ఎంపిక చేసుకుని ఎంబీబీఎస్ పూర్తి చేసి వృత్తిలో పేదలకు వైద్య సేవలు అందించడంలో ఎంతో సంతోషంగా ఉందని చిలంకూరు, ఎర్రగుంట్ల పీహెచ్‌సీల ప్రభుత్వ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి జ్యోత్స్న తెలిపారు.

మహిళా ఆర్థికాభివృద్ధికి కృషి..



మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారంటే అది వారిలో ప్రత్యేక శ్రద్ధ కృషి దాగిఉందని, మహిళలను అభివృద్ధి పరచడానికి పొదుపు సంఘాలలో ఉన్న మహిళ ఆర్థిక సాధికార అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని మెప్మా సీఓ విమల తెలిపారు.

ఉపాధి పథకం పనిలో ..



కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉపాధి హామీ పథకం కింద మహిళలకు పనులు కల్పిస్తూ వారికి కూలీ డబ్బులు పడే విధంగా పనులు చేస్తున్నామని ఏపీ నాగసులోచన తెలిపారు.

మహిళల అభ్యున్నతికి పునాది కావాలి



విద్యార్థినికి మెమెంటోను అందిస్తున్న డాక్టర్ శరణ్య



మాట్లాడుతున్న మెప్మా పీడీ రామ్మోహన్

పులివెందుల టౌన్ : మహిళల అభ్యున్నతికి మీరే పునాది కావాలని ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీలత విద్యార్థులకు సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కడప నెహ్రు యువ కేంద్రం, స్నేహిత అమృతహస్తం సేవా సమితిల సంయుక్త ఆధ్వర్యంలో ముందస్తు ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీలత, పీహెచ్‌సీ డాక్టర్ డాక్టర్ శరణ్య, న్యాయవ్యాదులు శశిరేఖ, శివకాంతిలు హాజరై కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన భాను, గంగా భవాని, తిరుమల కుమారి, నౌజియా, రేణుక, సబిహాలకు ప్రశంసా పత్రాలతోపాటు మెమెంటోలను అందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ సుధీర, అధ్యాపకులు, సేవా సమితి అధ్యక్షుడు రాజు, సేవా సమితి సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : మహిళలు అన్ని రంగాలలో రాణించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక మెప్మా కార్యాలయంలో ఆర్పీలు, మహిళలతో వారు సమావేశం నిర్వహించి ముందస్తు ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి మహిళలకు పంచిపెట్టారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. రాజకీయ రంగంలో అనేక పదవులను ఎక్కువగా మహిళలకే ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : ప్రస్తుతం అన్ని రంగాలలో మహిళలు రాణిస్తున్నారని, బ్యాంకులలో రుణాల మంజూరులో కూడా మహిళలకే అధిక ప్రాధాన్యత ఉందని మెప్మా పీడీ రామ్మోహన్ తెలిపారు. మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మెప్మా కార్యాలయంలో మెప్మా సంస్థ ఆధ్వర్యంలో సీఓ విమల, వసంతరెడ్డిల అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కమిషనర్ పి.జగన్నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న మహిళలను ఘనంగా సత్కరించారు.

పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ

ఎర్రగుంట్ల : ఈనెల 13వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామని తహసీల్దార్ ఏ నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఎన్నికలకు సబంధించి ఓపీఓలకు ఎన్నికల సరళిపై శిక్షణ అందించి మాట్లాడారు. మండలంలో 2903 ఓట్లు పట్టభద్రులు ఉండగా, ఉపాధ్యాయుల ఓట్లు 215 ఉన్నాయన్నారు. ఇందుకు సంబంధించి నాలుగు పోలింగ్ బూతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలబాలికల ఉన్నత పాఠశాలలో 43, 44 పోలింగ్ బూతులు, ఆర్టీపీపీలో డీఏవీ స్కూల్‌లో 45వ పోలింగ్ బూతును, బాలికల ఉన్నత పాఠశాలలో టీచర్స్ పోలింగ్ బూతును ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సరళిపై వారికి పూర్తిస్థాయి శిక్షణ అందించారు. కార్యకమంలో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.



సిబ్బందికి శిక్షణ ఇస్తున్న తహసీల్దార్ నాగేశ్వరరావు

ఘనంగా ఫేర్‌వెల్ పార్టీ

లింగాల : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఫేర్‌వెల్ పార్టీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు ఇంటర్ రెండవ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులు పరీక్షలు బాగా రాసి వందశాతం ఉత్తీర్ణతతోపాటు మంచి ర్యాక్‌లు సాధించి ఉన్నత విద్యనభ్యసించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

కమలాపురం : పట్టణ శివారులోని పాగేరు వంక వద్ద వెలసిన శ్రీలలితాపరమేశ్వరీదేవి అష్టమ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఆలయ వ్యవస్థాపకులు లింగాల కేశవరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం తిరుపతికి చెందిన ప్రముఖ వేద పండితులు సానబోగ శ్రీకాంత్ శర్మ, కడపకు చెందిన విజయభాస్కర శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు రుషీకేశవ శర్మ, లింగాల రామకేశవ శర్మలు అమ్మవారికి పూజలు నిర్వహించారు. దాతల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం చేపట్టిన భజన పోటీలు ఆకట్టుకున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

గంగమ్మకు ప్రత్యేక పూజలు

జమ్మలమడుగు : పట్టణంలోని మార్కెట్ వీధిలో ఉన్న గంగమ్మ దేవాలయంలో గంగమ్మ జాతర నిర్వహించి 25 సంవత్సరాలైన సందర్భంగా మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డిలు వేరువేరుగా పాల్గొని పూజలను నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి సన్మానం చేశారు.

చీనీతోటల్లో తేమశాతం తగ్గించండి

సింహాద్రిపురం : చీనీ తోటలలో భూమిలో తేమ శాతం అధికంగా ఉండటంవలన, కొన్ని ప్రాంతాలలో జౌకులెత్తడంవలన భూమిలో తేమ సరిగా ఆరకపోవడంతో చీనీచెట్ల వేర్లు కుళ్లిపోయి త్వరగా క్షీణిస్తున్నాయని శాస్త్రవేత్తలు శ్రీనివాసరెడ్డి, నాగరాజు, గోవిందరావులు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని బలపనూరు, అంకాలమ్మగూడూరు, నిడివెల్ల, గురిజాల గ్రామాలలో చీనీ తోటలను వారు పరిశీలించి మాట్లాడారు. చీనీ చెట్లు దెబ్బతినకుండా ఉండాలంటే తోటలో తేమ శాతం తక్కువగా ఉండేలా రోజుకు ఒక చెట్టుకు 60 లీటర్ల నీటిని మాత్రమే అందించాలన్నారు. పొలుసు పురుగు చీనీ చెట్లకు రసం పీల్చడంతో చెట్లు బంక కారి బెరడు చీలి త్వరగా చనిపోతున్నాయన్నారు. వీటి నివారణకు రైతులు తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం వైఎస్సార్ విశ్వవిద్యాలయ సలహా మండలి సభ్యుడు కసనూరు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు సబ్సిడీతో జీవ నియంత్రణ ఎరువులను ఇచ్చేలా ఎంపీ దృష్టికి తీసుకెళతానన్నారు. కార్యక్రమంలో హెచ్ఓలు మల్లేశ్వర రెడ్డి, రాఘవేంద్రారెడ్డి, ఉద్యాన, వ్యవసాయ సహాయకులు వీరారెడ్డి, ఉష, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ అరవిందనాథరెడ్డి, వెలుగోటి చంద్రశేఖరరెడ్డి, సర్పంచ్‌లు చంద్రశేఖరరెడ్డి, కరుణాకరరెడ్డి, మహేశ్వరరెడ్డి, రైతులు పాల్గొన్నారు.



దెబ్బతిన్న చీనీచెట్లను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు, తదితరులు

లింగాల : సాగులో ఉన్న చీనీ పంటలపై తెగుళ్లు విజృంభిస్తున్నాయని.. వీటివల్ల కాపుతో ఉన్న చీనీ చెట్లు నిలువునా ఎండిపోతున్నాయని చీనీ, నిమ్మ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు గోవిందరాజులు, నాగరాజు, శ్రీనివాసరెడ్డిలు తెలిపారు. మంగళవారం మండలంలో వారు పర్యటించి ఎండిపోతున్న చీనీ తోటలను పరిశీలించి మాట్లాడారు. చీనీ పంటలపూ ఎగిరే పెను మంగు, వేరుకుళ్లు తెగులు, బంక కారు తెగుళ్లు, పొలుసు పురుగు వ్యాపించి చీనీచెట్లు ఎండిపోతున్నాయన్నారు. త్వరలో గ్రామసభలు నిర్వహించి చీనీ చెట్లలో తెగుళ్ల నివారణకు అధికారులు సూచనలు ఇస్తారన్నారు. కార్యక్రమంలో హెచ్ఓ రాఘవేంద్రారెడ్డి, లింగాల, సింహాద్రిపురం మండలాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్లు కర్నా రమేష్‌కుమార్‌రెడ్డి, ప్రసాద్ రెడ్డి, వైఎస్సార్ విశ్వవిద్యాలయ సలహా మండలి సభ్యుడు శివప్రసాద్‌రెడ్డి, ఆయా మండలాల చీనీ రైతులు పాల్గొన్నారు.

జగనన్న మహిళా మార్ట్ అభివృద్ధికి కృషి చేయండి

పులివెందుల రూరల్ : మహిళలు అన్ని రంగాలలో ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బయట మార్కెట్ కంటే తక్కువ ధరలకు నిత్యావసర సరుకులను అందించే విధంగా జగనన్న మహిళా మార్కెట్‌ను ఏర్పాటు చేశారని మెప్మా పీడీ రామ్మోహన్‌రెడ్డి, ఎల్‌డీఎం దుర్గాప్రసాద్‌లు తెలిపారు. పట్టణంలోని పాత బస్టాండు సమీపంలో ఉన్న జగనన్న మహిళా మార్ట్‌ను వారు పరిశీలించి మాట్లాడారు. పొదుపు సంఘాలలో ఉన్న మహిళలు, ఆర్పీలు జగనన్న మార్ట్‌లో నిత్యావసర సరుకులు కొనుగోలు చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తక్కువ ధరలకే నిత్యావసర సరుకులు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో నాబార్డు డీడీఎం విజయ్, మెప్మా సీఓ గంగులయ్య, నాగన్న, హరిత తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించండి

పులివెందుల రూరల్ : పీహెచ్‌సీలలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అడిషనల్ డీఎంహెచ్ఓ ఖాదర్‌వలి తెలిపారు. మంగళవారం కుష్టు వ్యాధిపై నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించి మాట్లాడారు. భాకరాపురం, రోటరీపురం, నగరిగుట్ట ప్రాంతాలలో వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయని అలాగే టీబీకి సంబంధించి రోగులు ఎంతమంది ఉన్నారు ఏ విధంగా వైద్య సేవలు అందిస్తున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. నల్లపురెడ్డిపల్లె, పులివెందుల ఆరోగ్యకేంద్రాల వైద్యులు పాల్గొన్నారు.



సర్వేను పరిశీలిస్తున్న అడిషనల్ డీఎంహెచ్ఓ

వేంపల్లె : మండలంలోని తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ ఖాదర్‌వలి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని రికార్డులు, వ్యాధి నిరోధక టీకాలను పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ స్వాతిసాయి, హెల్త్ ఎడ్యుకేటర్ షఫివున్నీషా బేగం, సీహెచ్ఓ వెంకటరత్నం, సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, ఫార్మసిస్ట్ రేణుకాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

వేముల : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం అడిషనల్ డీఎంహెచ్ఓ ఖాదర్‌వల్లి ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. మండల వ్యాప్తంగా టీబీ రోగులకు సకాలంలో మందులను అందించాలని.. వారికి తరుచూ ఫోన్లు చేస్తే వారి ఆరోగ్యంపై ఆరా తీయాలన్నారు. వైద్యాధికారి శరణ్యారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రికి ఓసీ సేవాసంఘం వితరణ

ముద్దనూరు : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన పలు పరికరాలను ఓ.సి. సేవా సంఘం మంగళవారం వితరణగా అందజేశారు. సంఘం సభ్యులు వాటర్‌కూలర్, చైర్‌సెట్, ఐ.వి. స్టాండ్ సెట్‌లను వారు వితరణగా అందజేశారు. ఓ.సి. సేవా సంఘానికి మండల వైద్య అధికారి డాక్టర్ కరీష్మా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఓసీ సంఘం సభ్యులు మనోహర్‌రెడ్డి, సుధాకర్, సాంబశివారెడ్డి, రామ్మోహన్‌లు పాల్గొన్నారు.



వితరణగా అందజేసిన పరికరాలతో సంఘు సభ్యులు, వైద్యాధికారిణి

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

పులివెందుల టౌన్ : వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆయన పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. పట్టభద్రులందరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటును ఎమ్మెల్సీ అభ్యర్థి రవీంద్రారెడ్డికి వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్‌రెడ్డి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ శివగుర్విరెడ్డి, చేరెడ్డి చెన్నకేశవరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డి, దిలీఫ్ కుమార్‌రెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పులివెందులలో పట్టభద్రురాలిని ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి తదితరులు

జమ్మలమడుగు : వైఎస్సార్‌సీపీ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మతో కలసి మంగళవారం పట్టణంలోని 14,15,16 వార్డుల్లో ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. రామచంద్రారెడ్డి, వెన్నపూస రవీంద్రారెడ్డిలను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బడిగించల విజయలక్ష్మీ, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు పోరెడ్డి మహేశ్వరరెడ్డి, బడిగించల చంద్రమౌళి, సింగరయ్య, బ్రహ్మానందరెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మార్పుల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మైలవరం (జమ్మలమడుగు రూరల్) : ఎమ్మెల్సీ ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం మైలవరం మండలంలోని పెద్దకొమెర్ల, నవాబుపేట, తలమంచిపట్నం గ్రామాల్లో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ధన్నవాడ మహేశ్వరరెడ్డి, మాజీ

వేంపల్లె : వైఎస్సార్‌సీపీ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని జెడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబుళరెడ్డిలు ఓటర్లను కోరారు. మంగళవారం రాత్రి ఆర్‌కే వ్యాలీ ట్రిపుల్ ఐటీలో వారు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, ఎం.వి.రామచంద్రారెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీచర్స్ యూనియన్ అధ్యక్షుడు మిట్టా కృష్ణయ్య, ఎస్.అమరనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దముడియం : వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని పెద్దపసుపుల గ్రామంలో ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ పి.వి.రమణారెడ్డి, మండల కన్వీనర్ చవ్వా క్రిష్ణారెడ్డి, పద్మనాభరెడ్డి, శేఖర్‌రెడ్డి, సి.మనోహర్, పి.మధుసుధన్‌రెడ్డి, సర్వేష్ రెడ్డి, బాబురెడ్డి, పి.వెంకటరెడ్డి, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.



జమ్మలమడుగులో ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి, చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ

తొండూరు : వైఎస్సార్‌సీపీ మద్దతుదారుడు వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శాప్ రాష్ట్ర డైరెక్టర్ రవీంద్రారెడ్డి మంగళవారం మండలంలోని మల్లేల గ్రామంలో పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి కోరారు. అలాగే రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష మేరకు వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షఫి, తాలుకా కార్యదర్శి దశరథరామిరెడ్డి, ఎంపీటీసీ విజయ్‌శంకర్, సర్పంచ్‌లు రజియ, గోపాల్, మాజీ ఎంపీటీసీ శివశంకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు అశ్వనికుమార్, ముకుందారెడ్డి, బాలనరసింహారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, చలమారెడ్డి, బంగారు మునెయ్య, మధురెడ్డి, చంద్రశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లింగాల : వైఎస్సార్‌సీపీ తరపున పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు మంగళవారం పెద్దకుడాల గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు బాబురెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కర్నా రమేష్‌కుమార్ రెడ్డి, పెద్దకుడాల మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ కడప పార్లమెంట్ కన్వీనర్లు సారెడ్డి చంద్రశేఖరరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, గండిక్షేత్ర కిటీ సభ్యుడు అంకాల్‌రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.